

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

బుధవారం 8, జనవరి 2025 | 8 పేజీలు

ప్రశాంతంగా సీనియర్ అసిస్టెంట్ పదోన్నతులు

విశాలాంధ్ర-కడప : వైద్య మరియు ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయం జోన్-4 పరిధిలో మంగళ వారం నిర్వహించిన సీనియర్ అసిస్టెంట్ పదోన్నతు లు ప్రశాంతంగా ముగిశాయి. రాయలసీమ జిల్లాల పరిధిలో పనిచేస్తున్న మొత్తం 9 మంది జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించగా 7 మంది సీనియర్ అసిస్టెంట్ ఉద్యోగు లుగా పదోన్నతులు పొందారు. ఒకరు ఎం ఆర్ డి ఉద్యోగి కౌన్సెలింగ్ లో పాల్గొని ఉద్యోగం పొందారు. ఈ కౌన్సెలింగ్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ రామగిడ్డయ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆ శాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్. రామ రామగిడ్డ య్య మా ట్లాడుతూ ప్రభుత్వ నిబంధ నలు, ఉద్యోగుల సిని యార్టీ ప్రకారం పదోన్నతులు కల్పించిన ట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ భక్తవత్సలం, ఆఫీస్ సూపరింటెండెంట్ వెంకట సుబ్బమ్మ, సీనియర్ అసిస్టెంట్ యు. రవికుమార్,వనిష, ఆర్డీ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తల్లీ,కూతురు దారుణ హత్య

- తెలూరు తుమ్మలపల్లిలో విషాదం
- పోలీసుల అదుపులో కుటుంబ యజమాని

విశాలాంధ్ర-తొండూరు: వైయస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గం తొండూ రు మండలం తెలూరు తుమ్మలపల్లి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. భార్యా బిడ్డను కుటుంబ యజమాని హతమార్చిన సంఘటన గ్రామస్తులను కలచి వేసింది. ప్రస్తుతం పోలీసులు కుటుంబ యజమానిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. ఈ విషాద సంఘటనకు సంబంధించి హతుడి బంధువుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. తుమ్మలపల్లి లో సాధారణ జీవితం గడుపుతున్న గంగాధర్ రెడ్డికి భార్య శ్రీలక్ష్మి, కుమార్తె గంగోత్రి ఉన్నారు. శ్రీలక్ష్మి అదే గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో ఆయాగా పనిచేస్తోంది. కుమార్తె గంగోత్రి సదరు మండలంలోని ఇనగలూరు గ్రామంలో 9వ తరగతి చదువుతోంది బేల్దారి పనులు చేసుకుంటూసాధారణ జీవనం సాగిస్తున్న గంగాధర్ రెడ్డి ఇటీవల మద్యం బాగా అలవాటు చేసుకున్నాడు. బేల్దారి పనులు పక్కనపెట్టి

-5లో

మౌలిక వసతుల కల్పనకు

ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

విశాలాంధ్ర-రాయచోటి/ గాలివీడు: జిల్లాలోని అన్ని లేఅవుట్లలో గృహ నిర్మాణ పూర్తికి, మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత నిచ్చి త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికబద్ధంగా కృషి చేస్తోందని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కె.రాజాబాబు, అన్నమయ కలెక్టర్ శ్రీధర్ చామకూరి లబ్ధిదారులతో పేర్కొన్నారు. అన్నమ య్య జిల్లా నందు హౌసింగ్ లేఅవుట్లలో ఇండ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించడానికి మంగళవారం జిల్లా కేంద్రానికి విచ్చేసిన ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ రాజాబాబుకు రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా వివిధ లేఅవుట్లలో ఉన్న ఇండ్ల నిర్మాణ ప్రగతి, తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలలో వారు చర్చించుకున్నారు. అనంతరం లేఅవుట్లలో పూర్త యిన ఇండ్లను పరిశీలించడానికి, మౌలిక వసతుల కల్పన అంశాలను పరిశీలన నిమిత్తం రాయచోటి మండలం దిగువ అబ్బవరం, ఏపీ మోడల్ స్కూల్ వద్దనున్న లేఅవుట్లు, అలాగే గాలివీడు మండలం గుర్రాల మిట్ట, ఉర్దూ పాఠశాల ఎదురుగా ఉన్న హౌసింగ్ లేఅవుట్ లను జిల్లా కలెక్టర్, గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండి క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. స్థానికంగా నివాసం ఉన్న లబ్ధిదారులతో సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా త్రాగు నీటి సమస్య, అంతర్గత రోడ్ల సమస్యలను లబ్ధిదారులు గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండి, కలెక్టరుకు వివరించి వాటిని పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ కార్పొరేషన్ ఎండి మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పిదప గృహ నిర్మాణాలకు అత్యధిక ప్రాధాన్యత నిచ్చి 2024 డిసెంబర్ లోగా రాష్ట్రంలో లక్ష ఇళ్లు పూర్తి చేయాలన్న లక్ష్యాన్ని చేరుకోవడం జరిగిందన్నారు. లే అవుట్లలో మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం దృష్టి సారించిందని, త్వరలోనే నిధులు మంజూరు చేసి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న ఇండ్లను కూడా త్వరితగతిన పూర్తి చేసుకోవాలని, బిల్లులు కూడా త్వరితగతిన చెల్లిస్తున్నట్లు వివరించారు. అనంతరం వివిధ అంశాలలో లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివయ్య, ఈఈలు, డిఈలు, ఏఈలు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ అభివృద్ధికి సహకరించండి

కమిషనర్‌కు కార్పొరేటర్ల వినతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థ అభివృద్ధి కి సహకరించాలంటూ కడప నగరపాలక సంస్థ కమిషనర్ ను కార్పొరేటర్లు కోరారు. కడప నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం గత నెల 23 వ తేదీన జరిగిన సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసినటువంటి అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని మంగళవారం కమీషనర్ ఛాంబర్ లో కమిషనర్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం నగరపాలక సంస్థకు సంబంధించిన లీగల్ అడ్వైజర్ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ. గత నెల 23 వ తేదీన జరిగిన సర్వసభ్య సమావేశంలో నగరం అభివృద్ధి కొరకు 15 వ ఆర్థిక నిధులు కు సంబంధించిన అంశాలు ఉన్నాయని అవి ఆగిపోతే అభివృద్ధికి ఆటంకం కలుగుతుందని అన్నారు. దాదాపు 22 కోట్ల కు సంబంధించిన అభివృద్ధి ఆగిపోనుందని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశం జరిగిన రోజున అడుగడుగునా ఆటంకం కలగడంతో మా మేయర్ 8 మంది కార్పొరేటర్లను సస్పెండ్ చేశారని తెలిపారు. అయినప్పటికీ సభను వాయిదా వేసి మళ్లీ సభను కొనసాగించే క్రమంలో మళ్లీ సభలో గందరగోళం ఏర్పడిందని అయినప్పటికీ నగర అభివృద్ధి కుంటూ పడకుండా ఉండేందుకు మేమందరం అప్పటికే అజెండా కాపీలు పూర్తిగా చదివిన మేము ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందన్నారు. అయితే కమీషనర్ ప్రభుత్వానికి ప్రతిపాదన పంపకపోవడంతో కమిషనర్ను మళ్లీ మేము వెళ్లి అడిగామని తెలిపారు. ఆరోజు జరిగిన సమావేశంలో మీరు ఈకగ్రీవంగా చేతులెత్తినప్పటికీ నేను సరిగా చూడలేదని లీగల్ ఓపెన్ కు పంపాలని సమాధానం ఇచ్చారని తెలిపారు. నగర అభివృద్ధి ఆగకుండా ఉండేందుకు మేము కమిషనర్ కు లీగల్ అడ్వైజర్ సుధాకర్ బాబ్జికి వినతి పత్రాలు సమర్పించి నగర అభివృద్ధికి సహకరించాలని కోరామని తెలిపారు. డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి మాట్లాడుతూ కడప నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం లోని అన్ని అంశాలను పూర్తిగా చదివి నగర అభివృద్ధి కోసం ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని తెలిపారు. ఎక గ్రీవ తీర్మానాన్ని ప్రభుత్వానికి పంపవలసి ఉండగా కమిషనర్ అధికార పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపలేదని తెలిపారు. లీగల్ అడ్వైజర్ సుధాకర్ బాబ్జి మాట్లాడుతూ కడప నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో జరిగిన అంశాన్ని లీగల్ ఓపీనియన్ కు పంపారని తెలిసి నా దగ్గరకు సుమారు 33 మంది సంతకాలు చేసినటువంటి వినతి పత్రాన్ని కార్పొరేటర్లు సమర్పించారని తెలిపారు. కడప నగర అభివృద్ధి కొరకు ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగిందని కార్పొరేటర్లు తెలపడం జరిగిందని అన్నారు. నాకు వచ్చినటువంటి సమాచారం మేరకు చట్ట ప్రకారం చట్టాన్ని చూసి ఒపీనియన్ పంపుతానని తెలిపారు.

వైసీపీ నేత వైఎస్ అభిషేక్ రెడ్డి మృతి

విశాలాంధ్ర - పులివెందుల : వైసిపి వైద్యుల విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వైఎస్ అభిషేక్ రెడ్డి మృతి చెందారు. గత కొంతకాలం గా ఆయన అనారోగ్యా నికి గుర య్యారు. అనారోగ్య సమ స్యలతో హైదరాబాద్‌లోని ఏఐజి హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. లింగాల మండల ఇన్చార్జి గా వైకాపా తరపున 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పాల్గొన్నారు. వైఎస్ కుటుంబంలోనే ఎంపీ అవినాష్ రెడ్డి తర్వాత సొంత నియోజకవర్గ ప్రజలు ఆదరాభిమానాలు పొందిన యువ నాయకునిగా పేరుంది. అభిషేక్ రెడ్డి గత కొంత కాలం అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లోనే ఉన్న సందర్భంలో మంగళవారం సాయంత్రం సాయం కాలం తుది శ్వాస వదిలారు.. ఈయన వృత్తి రీత్యా డాక్టర్ గా ఉంటూ పేద ప్రజలకు సేవ చేయ డంలో మంచి డాక్టర్ గా మంచి పేరు సాధించారు. ఈయన రాజకీయాల్లో కూడా ఆయనకు అప్పజెప్పిన మండల బాధ్యతలను విజయవంతంగా నిర్వహిస్తూ వచ్చారు. ఈయన చేతనైనంతవరకు ప్రజల వినతులను స్వీకరిస్తూ లింగాల మండల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేవారు. అయితే అభిషేక్ రెడ్డి లేని లోటును ప్రజలు కూడా బాధాతత్వ హృద యాలతో ఆయన పార్థివ దేహం కోసం ఎదురుచూస్తున్నారు.

భూసమస్యలను పరిష్కరిస్తాం: తహసిల్దార్

విశాలాంధ్ర – కలికిరి: స్థానిక మండల కేంద్రం లో మంగళ వారం కలికిరి మేజర్ గ్రామ పంచా యతీ కార్యాలయం నందు తహసిల్దార్ మహేశ్వరి బాయ్, స్పెషల్ ఆఫీసర్ జయప్రకాష్, మండల టిడిపి నాయకులు రెడ్డప్ప రెడ్డి, వేంపల్లి అబ్దుల్ ఖాదర్, గ్రేడ్ వన్ పంచాయతీ కార్యదర్శి జి అశోక్, టిడిపి నాయకులు పి యోగేష్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్ ఆర్ ఎల్లయ్య, ల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా తహసిల్దార్ మహేశ్వరి బాయ్ మాట్లాడుతూ.. కలికిరి గ్రామ ప్రజల నుండి 24 అర్జీలు వచ్చాయని అందులో కొన్ని భూ సర్వేలు, కొన్ని భూమి ఆన్లైన్లో చేయడం, కొన్ని పాస్బుక్కుల కొరకు, కొన్ని వన్ బిల కొరకు, వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారిని టి మంజుల, ఫారెస్ట్ అధికారిని భువనేశ్వరి, మండల సర్వేయర్ రెడ్డప్ప, వీఆర్వోలు ప్రసాద్ రెడ్డి, రెడ్డి రాణి జి, గౌరీ, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పదవ తరగతి స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర–సంబేపల్లె: స్టేట్ టీచర్స్ యూని యన్ (ఎస్ టియు) ఆధ్వర్యం లో రూపొం దించిన పదవ తరగతి అధ్యయ న సామాగ్రిని సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు సంఘ నాయకులు మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా ఎస్టీయూ అధ్యక్షులు అంకం శివారెడ్డి మాట్లాడుతూ సాధారణ విద్యార్థులు కూడా సులభంగా అర్థం చేసుకొని ఉత్తీర్ణత పొందే విధంగా పాఠ్యపుస్తకా లను రూపొందించడం జరిగిందన్నారు. విద్యా ర్థులు ఈ పుస్తకాలను సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు మడితాటి నరసింహారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్ మురళి కుమార్, మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, సంఘ నాయకులు నాగేశ్వర, రామ కృష్ణారెడ్డి, ధనుంజయ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

దేవాదాయ భూముల ఆక్రమాలపై చర్యలు

విశాలాంధ్ర– గాలివీడు : దేవాలయాలకు సంబంధించిన భూముల ఆక్రమ ణలపై చర్యలు తీసుకుంటామని జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి విశ్వనాథ్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం మండలం లోని ఎగువగొట్టివీడు పంచాయతీలో తాసిల్దార్ భాగ్యలత ఆధ్వర్యం లో జరిగిన రెవెన్యూ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని రైతుల భూ సమస్యలను సత్వర పరిష్కారానికే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నదన్నారు. మా శాఖ ద్వారా ఉద్యోగులు, ఇన్స్పెక్టర్లు సదస్సులకు హాజరై కార్డుల ద్వారా దేవాదాయ భూములను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. దేవాదాయ భూములకు మోటేషన్ ద్వారా పట్టాదారు పాసుపుస్తకాలు పొందడ ము, సర్వే చేసి భూముల దురాక్రమణ నుంచి కాపాడడం దేవాదాయ శాఖ చట్టం మేరకు ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి వారు కవులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో సర్వేయర్ మురళి, వీఆర్వో విమల్ కుమార్, విలేజ్ సర్వేయర్ వినోద్ కుమార్, మాజీ సర్పంచ్ ప్రభాకర్ నాయుడు, టిడిపి నాయకుడు శివప్ప నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

మీరైనా ప్రభుత్వానికి చందాలు ఇవ్వండి

యాచకునికి వినతి పత్రం ఇచ్చిన ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్

విశాలాంధ్ర– పీలేరు: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియం బర్స్మెంట్, తల్లికి వందనం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పీలేరు పట్టణం లో నీ గాంధీ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి అనంతరం యాచకునికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కే మాధవ్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు టీయల్ వెంకటేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకమునకు విద్యార్థులకు అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వా త వాటిని విస్మరించిందన్నారు. మేము అధికారంలోకి వస్తే తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది విద్యార్థులు చదువుతుంటే అందరికీ 15000 చొప్పున ఇస్తామని నమ్మబలకడం జరిగిందన్నారు. అదేవిధం గా ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ యువగలం పాదయాత్రలో విద్యార్థులతో మీటింగు పెట్టి మీకు వైసీపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వలేదు మేము అధికారంలోకి వస్తే ప్రతి ఒక విద్యార్థికి ఫీజు రియంబ ర్స్మెంట్ ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. అధికా రంలోకి వచ్చి నెలలు గడుస్తున్నా బడ్జెట్ సమా వేశాలు జరిగిన నామ మాత్రం గానే విద్యార్థు లకు మేము న్యాయం చేస్తాం దాదాపు 6,800 కోట్లు బకాయిలు చెల్లిస్తాం అని చెప్పినప్పటికీ ఇప్పుడు మళ్లీ మాట మార్చి ఈ ఏడాది నుంచి తల్లికి వందనం ఇవ్వం వచ్చే ఏడాది నుంచి ఇస్తాం మా దగ్గర బడ్జెట్ లేదు అని చెప్పటం సిగ్గుచేటు అన్నారు. దీనికి నిరసనగా మేము రాష్ట్ర ప్రభుత్వం దగ్గర మాకు ఇచ్చే 3,850 కోట్లు బకాయిల డబ్బులు లేవంట పొట్టకూటి కోసం రూపాయి రూపాయి పోగు చేసుకునే యాచకులారా మీరైనా రాష్ట్ర ప్రభుత్వానికి చందాలు ఇవ్వండి అని విన్నత రీతిలో యాచకునికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అన్నమయ్య జిల్లా గర్ల్స్ కన్వీనర్ భవిత, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పునీత్, వినోద్, మదనపల్లి నియోజక వర్గ ఎగ్జిక్యూటివ్ నెంబర్ రెడ్డి, పీలేరు నియోజకవర్గ నాయకులు దేవిడ్, జగదీశ్వర్ రెడ్డి, గోవర్ధన్, సురేష్ నాయుడు, మండల కార్యదర్శి రెడ్డి కృష్ణ ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

చిన్నారులందరికీ టీకాలు వేయాలి

విశాలాంధ్ర–తొండూరు: అర్హత కలిగిన చిన్నారులం దరికీ టీకాలు వేయాలని డాక్టర్ రేష్మ అన్నారు. తొం డూరు ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో మంగళవారం డాక్టర్ రేష్మా ఆధ్వర్యంలో ఆశాడే కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా రేష్మ మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం బుధ, శనివారాలల్లో నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు అర్హులైన పిల్లలందరికీ టీకాలు అందించాలని తెలి పారు. టీకాలు వేయు ప్రదేశం శు భ్రంగా ఉంచాలని, తల్లులకు టీకాలు ఏ వ్యాధులు రాకుండా వేస్తున్నామో తెలియజేయాలన్నారు. అర్హులైన అందరికీ వంద శాతం టీకాలు వేయాలని తెలిపారు. కాలనుగుణ వ్యాధుల గురించి ఊపిరి తిత్తుల వ్యాధుల గురించి. నివారణ చర్యలు గురించి తీసుకోవలసిన జాగ్రత్త ల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వ హించాలని తెలి పారు. ఆసుపత్రి ప్రసవాలు పెంచాలని సాధారణ కాన్పులను తొండూరు ఆసుపత్రి యందు చేస్తారని తెలిపారు. ఇంటింటి దర్శ నాల ద్వారా అసంక్రమణ వ్యాసులైన రక్తపోటు, మధుమేహం, హిమోగ్లోబిన్ మరియు క్యాన్సర్ వ్యాధులను గుర్తించాలని తద్వారా త్వరగా చికిత్స చేయుటకు వీలవుతుందన్నారు. పై వాటి ద్వార సంభవించే మరణాలు నివారించాలని తెలిపారు అలాగే పాఠశాల ఆరోగ్య క్రమం ప్రతి గురువారం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆరోగ్య అధికారిని విజయ, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, సూపర్వైజర్ శశికళ హెల్త్ ప్రొవైడర్స్ సోమేశ్వరీ, శిరీష, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిరుధాన్యాల ఉత్పత్తుల ప్రదర్శన

విశాలాంధ్ర–పులివెందుల: పులివెందుల పట్టణం లోని బ్రాహ్మణపల్లె గ్రామంలో ఫుడ్ టెక్నాలజీ ఎన్ఎస్ ఎస్ వాలం టీర్లు మంగళవారం ఏర్పాటు చేసిన చిరుధాన్యాల ఉత్పత్తుల ప్రదర్శన ఆకట్టుకుంది. స్థాని ఆహార విజ్ఞానశాస్త్ర సాంకేతిక కళాశాల వారు దత్తత తీసుకున్న బ్రాహ్మణపల్లి గ్రామంలో జాతీయ సేవా పథకంలో భాగంగా మంగళవారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా నాల్గొవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆవరణలో కిచెన్ గార్డెన్ తయారు చేశారు. అక్కడే నేలను చదును చేసి పాలకూర, గోంగూర, తోటకూర, బెండకాయ, చిక్కుడు, గోరు చిక్కుడు, కాకరకాయ, ముల్లంగి విత్తనాలను నాటారు. అతి సులువుగా రాగి, జొన్నలు మొదలగు ఇతర చిరుధాన్యాలతో కేక్ లను తయారీ విధానాలు స్వయంగా తయారు చేసి చూపించారు. ఈ సంద ర్భంగా అధ్యాపకురాలు ఇంజనీర్ నజ్మా మాట్లా డుతూ ఇటువంటి చిరు ధాన్యాలతో విలువ ఆధా రిత ఉత్పత్తుల ఆవశ్య కత, వాటి ఉపయోగాలు, పోషకాలు గ్రామస్తులకు విపులంగా వివరించారు. ఈ సందర్భంగా బయట దొరికే కేక్ లతో పోలిస్తే కళా శాల వారు మైదా లేకుండా చిరుధాన్యాలతో తయారు చేసిన కేక్ చాలా రుచిగా సులభమైన పద్ధతిలో ఉందని కొందరు గ్రామస్తులు అభినందిం చారు. అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాసెసింగ్ యంత్రాలు, సౌకర్యాలు చూడుటకు, శిక్షణా కార్యక్రమాలలో పాల్గొనుటకు గ్రామస్థులను కళాశాలకు రావాల న్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, జాతీయ సేవా పథకము కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ, డాక్టర్ నివేదిత, అధ్యాపకులు ఇంజనీర్ నజ్మా, డాక్టర్ సాయి శ్రీనివాస్, ఎన్.వి. సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

రఘురామిరెడ్డిని కలసిన ఖాజీపేట వైసిపి నాయకులు

విశాలాంధ్ర – ఖాజీపేట : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం కడప జిల్లాలో పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటూ పార్టీ పదవుల పునర్వ్యవస్థీకరణ సందర్భంగా ఖాజీపేట మండలం సుంకేసుల గ్రామానికి చెందిన కే అగ్రహారం సొసైటీ మాజీ చైర్మన్ పివి రాఘవరెడ్డిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించింది. మైదుకూరు నియోజకవర్గం నుంచి పివి రాఘవరెడ్డికి వైయస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకానికి సహకార మందించిన మైద ుకూరు మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామి రెడ్డిని ఖాజీపేట మండలానికి చెందిన వైయస్సార్సీపి నాయకులు ప్రొద్దుటూరులోని ఆయన నివాసంలో కలసి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో దువ్వూరు ఎంపీపీ కానాల జయ చంద్రారెడ్డి, వైఎస్ఆర్సీపీ మండల కన్వీనర్ దుగ్గిరెడ్డి మురళీ మోహన్ రెడ్డి, కేసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ డీఎల్ శ్రీనివా సుల రెడ్డి, కూనవారిపల్లి సర్పంచ్ సుబ్బారెడ్డి, మండల వైఎస్ఆర్ సీపీ నాయకులు శెట్టి పల్లి శిద్దారెడ్డి, గుత్తికొట్టాలు వేమారెడ్డి, కూనవారిపల్లి చిన్న సుబ్బారెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

దివ్యాంగులకు దుస్తులు వితరణ

విశాలాంధ్ర–పులివెందుల: స్థానిక జెఎన్టి యు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం దివ్యాంగులకు దుస్తులను వితరణ అందించారు. అంధులలిపి ప్రదాత లూయి బ్రెయిలీ స్మారకోత్సవాలను పురస్కరించుకుని జెఎన్టియు హెల్పింగ్ హ్యాండ్స్ విద్యార్థులు కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ సెమినార్ హాల్లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రిన్సిపల్, అధ్యాపకులతో కలిసి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. అనంతరం కళాశాల ఆంగ్లఅధ్యాపకులు ప్రొఫెసర్ సాంబయ్య ఆధ్వర్యంలో హెల్పింగ్ హ్యాండ్స్ విద్యార్థులు దివ్యాంగులకు దుస్తులను వితరణగా పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డిరఘునాథరెడ్డి, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విష్ణువర్ధన్, కళాశాల ఆచార్యులు వేణుగోపాల్ రెడ్డి, మురళి, సాంబయ్య, కళాశాల సిబ్బంది రామమునిరెడ్డి, కంప్యూటర్ సైన్స్, మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మరో మహిళ మృతి

విశాలాంధ్ర- రామసముద్రం : సోమవారం తిరుపతి జిల్లా చంద్రగిరి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో రామసముద్రం మండలం చింపర పల్లి సింగం వారి పల్లె లకు చెందిన పెద్ద రెడ్డమ్మ లక్ష్మమ్మలు సంఘటన స్థలంలోని మృతిచెందగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చింపరపల్లి గ్రామానికి చెందిన తులశమ్మ(46) మృతి చెందింది. మృతురాలికి ఒక కుమారుడు కుమార్తె కలరు ఒకే గ్రామంలో ఇద్దరు మృతి చెందడంతో ఆ కుటుంబాలలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. తులశమ్మ అంత్యక్రియలు మంగళవారం స్వగ్రామం చింపర పల్లెలో కుటుంబ సభ్యుల అశ్రు నయాల మధ్య జరిగాయి.

జెడ్పీ నిధులతో ఉపరితల జలశయాన్ని నిర్మించాలి

విశాలాంధ్ర- వేంపల్లి: చక్రాయ పేట మండలం గండిక్షేత్రంలో భక్తుల తాగునీటి సౌక ర్యార్థ లక్ష లీటర్ల సామర్థ్యంతో ఉపరితల జలాశయం నిర్మించాలని ఆలయ ప్రధాన అర్చకులు కేసరిస్వామి, మాజీ చైర్మన్ కల్లూరు వెంకటస్వామిలు కోరారు. ఆ మేరకు కడప జెడ్పీ కార్యాలయంలో మంగళవారం జెడ్పీ సీఈవో ఓబులమ్మకు వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం గండిక్షేత్రంలో 50వేల లీటర్ల ఉపరి తల జలాశయం ఉందన్నారు. అయితే భక్తుల రద్దీ పెరిగిన నేపథ్యం లో లక్షలీటర్ల సామర్థ్యం కలిగి ఉపరితల జలాశయం అవసరం ఉందన్నారు. ఇటీవల గండిక్షేత్రం విచ్చేసిన సీఈవో ఓములమ్మకు ఈ విషయమై విన్నవించడంతో ఇందుకు ఆమె సానుకూలంగా స్పందించారు. ఈ మేరకు నివేదికలు పంపాలని ఈవోకు సూచించారు. తాజాగా అర్చకులు కేసరి, మాజీ చైర్మన్ వెంకటస్వామిలు ఆమె చాంబర్‌లో కలుసుకుని జెడ్పీ నిధులతో ఉపరితల జలాశయ నిర్మాణం చేపట్టాలని వారు వినతిపత్రంలో విన్వఇంచారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

విశాలాంధ్ర - బద్వేలు : నాలుగు రోడ్ల కూడలిలో మంగళవారం సాయంత్రం అర్బన్ ఎస్ఐలు సత్యనారాయణ, రవికుమార్‌లు పలు ప్రధాన రహదారులలో ముమ్మ రంగ వాహనాలు తనిఖీలు చేపట్టారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహనాల రికార్డు లేని వాహనదారులకు జరిమానా విధించారు. వాహనదారులు ప్రతి ఒక్కరు వాహనాలకు సంబం ధించిన రికార్డును ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండాల న్నారు. అలాగే వాహనాలు రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ ఆపి ట్రాఫిక్ అంతరానికి పాల్పడవద్దని పలువురు వాహనదారులకు సూచిం చారు. వాహనాల తనిఖీలో పోలీస్ సిబ్బంది లక్ష్మీనరసయ్య, హోం గార్డులు శ్రీనివాసులు రెడ్డి, ప్రకాష్, గురవయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర -రామసముద్రం : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి మూడు లక్షల రూపాయలు ఆర్థిక సాయం ప్రభుత్వం తరఫున అందజేయనున్నట్లు మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ భాష తెలిపారు. సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మూడు కుటుంబాలకు చెందిన మహిళలు మృతి చెందడం బాధాకరమని తెలిపారు. సోమవారం రాత్రి మృతి చెందిన పెద్ద రెడ్డమ్మ లక్ష్మమ్మ మృతదేహాలకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. దహన క్రియలకు 10000 రూపాయలు అందజేశారు.

పంట నమోదు ప్రక్రియను పరిశీలించిన అధికారి

విశాలాంధ్ర - ముద్దనూరు : మండలంలోని పెనికలపాడు 2 రైతు సేవా కేంద్రం పరిధిలోని కొత్తపల్లె గ్రామంలో రభి లో సాగు చేసిన నువ్వు,జొన్న పంటలను పరిశీలించి అనంతరం పంట నమోదు ప్రక్రియను పరిశీలించినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్టారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రభి లో సాగు చేసిన నువ్వు పంటను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు అందించినట్లు తెలిపారు.నువ్వు పంటలో పిల్లోడి (వెర్రి) వైరస్ తెగులు ఆశించింది అని ఈ లక్షణాలు కనిపించిన వాటిని వెంటనే పీకి వేసి ,ఏరి వేసి పక్కన పూడ్చి వేయాలి అని తెలిపారు.దీని నివారణకు ఇమిడాక్లోపిడు 0.3 గ్రాములు లేదా అస్టమా ప్రైడ్ 0.3 గ్రాములు అలాగే బూడిద తెగులు ఆశించింది అని దీని నివారణకు వెటబుల్ సల్ఫర్ అనే మందును 3 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి అని అన్నారు.రైతులు రభిలో సాగు చేసిన అన్ని పంటలను తప్పని సరిగా రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలి అని అన్నారు.ప్రతి రైతు సాగు చేసిన పంటలను పంట నమోదు చేసుకోవడం బాధ్యత తో భావించాలి అని తెలిపారు. పంట నమోదు కాకపోతే వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ఏ పథకం వర్తించదు అని అన్నారు.పంట నమోదు తో రైతుకు చాలా ప్రయోజనాలు పొందవచ్చును అని అన్నారు. జనవరి మాసం చివరి కల్లా సిబ్బంది సహకారంతో రభిలో సాగు చేసిన అన్ని పంటలను100 శాతం పంట నమోదు పక్రియ పూర్తి చేస్తాం అని వ్యవసాయ అధికారి అన్నారు.

ఆల్ ఇండియా కిసాన్ సభ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణం కడప రోడ్డు లోని మండల అగ్రికల్చర్ ఆఫీస్ ఆవరణలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి 2025 సంవత్సరం క్యాలెండర్ ను మైదుకూరు డివిజన్ అగ్రికల్చర్ ఏడిఏ ఎం. కృష్ణమూర్తి, వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం కెవికె ప్రధాన శాస్త్రవేత్త ఎం. బాలకృష్ణ, మైదుకూరు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఏఓ పి. లక్ష్మీ ప్రసన్న, వనిపెంట కెవికె శాస్త్రవేత్త ఫిరోజ్ హుస్సేన్, న్యాయ వాది, ఏఐటీయూసీ మైదుకూరు నియోజకవర్గం కార్యదర్శి ఏ.వి. శివరాంలు ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి 2025 క్యాలెండర్ ను మా చేతులు మీదుగా ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉన్నదని, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా సమితి నాయకులు రైతాంగ సమస్యల పైన ఎప్పటికప్పుడు స్పందిస్తూ పంటలకు సంబంధించిన సమస్యలను వ్యవసాయ అధికారుల దృష్టికి తీసుకువస్తూ, అదేవిధంగా రైతుల భూమి సమస్యలను రెవిన్యూ అధికారుల దృష్టికి తీసుకువస్తూ సమస్యల పరిష్కారానికి చాలా బాగా పనిచేస్తాఉన్నారని అన్నారు. రైతు సంఘం లాంటి సంఘాలు ఉండడం వలన అధికారుల మైన మేము కూడా సమస్యల పరిష్కారానికి తొందరగా, జాగ్రత్తగా పనిచేసే దానికి అవకాశం ఉంటుందని, రైతు సంఘం ఆధ్వర్యంలో తీసుకువచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి రైతుల అభ్యున్నతికి పాటుపడతామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుముగారి పెద్ద పుల్లయ్య, జిల్లా సమితి సభ్యులు గోశెట్టి రామ్మూర్తి, సిరిగిరి బాలసుబ్బయ్య, ఆదిలక్ష్మి పెస్టిసైడ్స్ ప్రొప్రైటర్ కె. ఓబులేసు, రైతు సంఘం నాయకులు నల్లపురెడ్డి సుబ్బారెడ్డి, కొట్టే రామ్మోహన్, రైతులు ధన పాల నారపు శెట్టి, ఏ.పోతులూరయ్య, బి. పి. శ్రీధర్, ఎం. గంగరాజు పాల్గొనడం జరిగింది.

12న జరిగే కులదహనం చైతన్య సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- పీలేరు : భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) 13వ వార్షికోత్సవాల్లో భాగంగా ఈనెల 12వ తేది ఆదివారం మదనపల్లెలో నిర్వహిస్తున్న "కుల దహనం" కుల నిర్మూలన చైతన్య సభను జయప్రదం చేయాలని భారతీ య అంబేడ్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక బాస్ కార్యాలయం నందు బాస్ నేతలతో కలిసి పాలకుంట శ్రీనివాసులు కుల దహనం కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సమస్యను వ్యూహాత్మ కంగా జఠిలం చేసి, అంబేడ్కర్ కుల నిర్మూలనా ఉద్యమాన్ని బిజెపి తిరోగమనం వైపుకు మళ్లించిం దని, ఈకుట్ర అర్థం చేసుకోలేక మాల - మాదిగలు ఒకరిపై మరొకరు కత్తులు నూరుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్గీకరణ సమస్యను అడ్డంపెట్టుకొని బిజెపి వ్యూహాత్మకంగా తిరోగమనం వైపుకు మళ్లించిన కుల నిర్మూలనా ఉద్యమాన్ని తిరిగి పురోగమనం బాటలోకి మళ్లించడానికే భారతీయ అంబేడ్కర్ సేన కుల నిర్మూలనా ఉద్యమాన్ని భుజాలకు ఎత్తుకున్నదని, ఇందులో భాగంగానే భారతీయ అంబేడ్కర్ సేన వ్యవస్థాపకులు పిటీఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీన కుల దహనం పేరుతో కుల నిర్మూలనా చైతన్య సభను నిర్వహించడం జరుగుతుందని, బాస్ శ్రేణులతో పాటు, కుల నిర్మూలనను కోరుకొనే వారందరూ ఈసభకు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని పాలకుంట శ్రీనివాసులు కోరారు. ఈకార్యక్రమంలో బాస్ జిల్లా నాయకులు ముల్లంగి కృష్ణయ్య, నాయకులు పల్లెపోగు హరినాథ, ఎర్రబెల్లి మల్లికార్జున, ముల్లంగి గురవయ్య, రామకృష్ణ, సురేంద్ర పాల్గొన్నారు.

శ్రీ సౌమ్యనాథ స్వామి హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-నందలూరు : జిల్లాలో ప్రసిద్ధి గాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయ హుండీని మంగళ వారం లెక్కించగా దాదాపు 2,29,555/- రూపాయలు వచ్చినట్లు ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక నెల రోజుల ఉండిని లెక్కించడం జరిగిందని అన్నారు. మొత్తం డబ్బును ఆలయ బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ హనుమంతయ్య, టీటీడీ విజిలెన్స్ అధికారి మల్లారెడ్డి, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-నందలూరు: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సభా భవనం నందు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన బుధవారం ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాధాకృష్ణ తెలిపారు. ఈ సమావేశానికి జడ్పిటిసి సభ్యులు, మండల ఎంపీటీసీ సభ్యులు, కో- ఆప్షన్స్ సభ్యులు, గ్రామ సర్పంచులు మరియు మండల ఉన్నతాధికారులు తప్పక హాజరు కావాలని అన్నారు.

గర్భవతులకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

విశాలాంధ్ర - ముద్దనూరు : గర్భవతులు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు శ్రీకాంత్, నాగార్జున తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం వైద్యాధికారులు శ్రీకాంత్, నాగార్జున ఆధ్వర్యంలో ఎఎన్ఎమ్, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహిం చారు. వారు మాట్లాడుతూ వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గర్భవతుల వివరాలు వంద శాతం నమోదు చేయాలని అన్నారు. గర్భవతులకు వ్యాధి నిరోధక, ధనుర్వాత టీకాలు పూర్తి చేయాలన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలకు జీరో డోస్ పోలియో, బిసిజి టీకాలు వేయాలన్నారు. ప్రతి ఒక్క బిడ్డను 6,10,14వారాల్లో వ్యాధి నిరోధక టీకాలు వేయాలని సూచించారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవించేలా ప్రోత్సహించాలన్నారు. ఎన్ సిడి,సిడి సర్వే వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆశా నోడల్ అధికారి శోభాకుమారి, సూపర్ వైజర్ రామారావు, సిబ్బంది పాల్గొన్నారు.

వంట ఏజెన్సీ మార్పు

విశాలాంధ్ర-సిద్ధవటం : భాకరాపేట సమీపాన ఉన్న పోలీస్ పటాలయం పాఠశాల యందు మెనూ నాణ్యత లోపం వల్ల పిల్లల తల్లిదండ్రుల కమిటీ సమావేశం ఏర్పాటు చేసి నూతన వంట ఏజెన్సీని ఎన్నుకున్నారు. మండలంలోని పోలీస్ పటాలయం స్కూల్లో నూతన వంట ఏజెన్సీ విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సమకూర్చడానికి పుత్త విజయ కుమారిని ఎన్నుకొని సోమవారం నుండి భోజనం సమకూరుస్తున్నారు పాత వంట ఏజెన్సీ సంబంధించిన ఎం విజయ కుమారి వంటగది సంబంధించిన తాళాలు ఇవ్వకపోవడంతో విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ ఆవర ణంలోని నూతన ఏజెన్సీ వారు భోజనం సమకూర్చారు విద్యార్థిని, విద్యార్థులకు అవస్థలు తప్పలేదు. స్కూల్ హెడ్మాస్టర్ నాగ ముని రెడ్డి మాట్లాడుతూ పాత వంట ఏజెన్సీ వారికి నోటీసులు సమకూర్చామని వంట గది తాళాలు ఇవ్వలేదని స్థానిక గ్రామ సచివాలయంలో మహిళా పోలీస్ కు ఫిర్యాదు చేశామని అన్నారు విద్యార్థినీ విద్యార్థులకు మెరుగైన భోజనం అందిస్తున్నారని సమస్య పరిష్కారం చేస్తామని అన్నారు.

పింఛన్‌దారులను తనిఖీ

విశాలాంధ్ర-అట్లూరు: అట్లూరు మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం పెన్షన్స్ మంచానికే పరిమితమైన 15000 పెన్షన్ తీసుకునే రోగులు యొక్క స్థితిని తెలుసుకునేందుకు వెరిఫికేషన్ మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీడీవో భాస్కర్ బాబు మరియు సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిం చారు. అట్లూరు మండ లం లోని 5 మంది రోగులను డాక్టర్ల బృందం పరిశీలిం చడం జరిగింది. అట్లూరు, కుంభగిరి, తంబల గుంది, ముత్తుకూరు ,కొండూరు తదితర గ్రామాలలో రోగులను డాక్టర్ల బృందం పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పంచాయతీ సెక్రెటరీ ఆనందరావు, వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయాల్లో నైతిక విలువలు ఉండాలి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : ప్రజాస్వామ్యం లో తాను నైతి క విలువలతో కూడిన రాజకీయాలు చేస్తూ కార్యకర్తలకు అన్నివేళలా అండగా ఉంటానని వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. తన స్వగృహంలో మంగళవారం రామాపురం మండలం రాచపల్లె పంచాయతీ గంగనేర్ క్వార్టర్స్ కు చెందిన గాలివీటి నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ కార్యకర్తలు భారీగా తరలివచ్చి రమేష్ కుమార్ రెడ్డిని దుశ్శాలువాలతో సన్మానించి పూలమాలలు పుష్పగుచ్ఛాలు అందజేశారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు. తాము అధికారంలో ఉన్న లేకపోయినా నన్ను నమ్ముకున్న కార్యకర్తలకు వారి కష్టనష్టాల్లో పాలుపంచుకుంటానని రమేష్ కుమార్ రెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

మండల స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-కొండాపురం: సంక్రాంతి పండుగను మండలంలోని తాళ్ల ప్రొద్దుటూరు గ్రామంలో రెండెద్దుల రామాంజనేయ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ పోటీలు ఈనెల 10వ తేది నుండి ప్రారంభమవుతాయి. మ్యాచ్ ఎంట్రీ ఫీజు 500రూపాయలు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని, ప్రథమ బహుమతి 20116, రెండవ బహుమతి 15116 అందజేస్తామని పేర్కొన్నారు.

జార్జిక్లబ్‌పై రాజకీయాలొద్దు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జార్జీ కారోనే షన్ క్లబ్‌పై రాజకీయాలు చేయడం సమజసం కాదని జార్జీ కారోనే షన్ క్లబ్ సెక్రటరీ పురుషోత్తం రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక జార్జీ కారొనేషన్ క్లబ్ కమిటి సభ్యులు పాత్రికే యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జార్జీ క్లబ్ సెక్రటరీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ 1911లో జార్జీ కారోనేషన్ క్లబ్ ఏర్పాటుచేశారని, 115సంవత్సరాల చరిత్ర కలిగిన జార్జీ క్లబ్‌లో లాయర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, లెక్చరర్లు, టీచర్లు, ఇతరత్ర ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారస్థులు మెంబర్లుగా ఉన్నారని గుర్తు చేశారు. అలాగే ప్రొద్దుటూరులో జరిగే జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను జార్జి క్లబ్ ప్రోత్సహిస్తూ ఆయా క్రీడాకారులకు సౌకర్యాలు కల్పిస్తున్నదని అన్నారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి జార్జీ క్లబ్‌పై ఆరోపణలు చేస్తూ ప్రకటన చేయడం వింతగా ఉందన్నారు. జార్జీ క్లబ్‌లో జరిగే కార్యక్రమాలు రాచమల్లు ప్రసాద్‌రెడ్డికి తెలిసి కూడ జార్జీక్లబ్‌లో జూదం ఆడేందుకు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ద్వారా జిల్లా ఎస్పీని కలిశారని పేర్కొనడం ఏమిటని ప్రశ్నించారు. అసాంఘీక కార్యకలాపాలను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ప్రోత్సహించరని ఇది తెలిసి కూడ రాచమల్లు ప్రసాద్ రెడ్డి జార్జీ క్లబ్‌పై రాజకీయం చేయడం సరికాదన్నారు. ఈసీ మెంబర్, రిటైర్డ్ ఎస్ఐ శంకర్‌రావు మాట్లాడుతూ జార్జీ క్లబ్ గురించి అవాస్తవాలు మా ట్లాడటం మాజీ ఎమ్మెల్యే రాచమల్లుకు సరికాద న్నారు. రాచమల్లు ఎమ్మె ల్యేగా ఉన్న హయాంలో జార్జీ క్లబ్‌లో జరిగే క్రీడలను కళాకారులను ప్రోత్సహిస్తూ ఆయా కార్యక్రమాలలో ముఖ్య అతిధిగా హాజరై క్రీడలకు పుట్టినిల్లు ప్రొద్దుటూరు అని అలాంటి క్రీడలను కళాకారులకు జార్జీక్లబ్ సౌకర్యాలు కల్పించడం ఎంతో హర్షనీయం అని పేర్కొన్న రాచమల్లు నేడు జార్జీక్లబ్ జూద నిలయంగా కనిపిస్తుందా అని ఆయన రాచమల్లును ప్రశ్నించారు. జార్జీక్లబ్‌కు వస్తున్న అందరు పీస్‌ఆఫ్‌మైండ్ కోసం అన్నారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు క్లబ్ స్కిల్ గేమ్స్ ఆడుకోవడం తప్ప మరొకటి కాదన్నారు. పదకొండు వందల మంది సభ్యులు ఉన్నారని, సభ్యుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడటం మాజీ ఎమ్మెల్యే రాచమల్లుకు సరికాదన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలందరికి ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు గురించి తెలుసు అని, ఎవరు అసాంఘీక కార్యకలాపాలు ప్రోత్సహిస్తారో ఎవరు ప్రోత్సహించరో ప్రజలకు తెలుసు అన్నారు. మీ రాజకీయాలు మీ ఇండ్ల వద్ద చూసుకోండి, జార్జీ క్లబ్‌పై రుద్దకండని ఆయన హితవు పలికారు. ఈ సమావేశంలో ఈసీ మెంబర్లు హరిహరప్రసాద్, శివచంద్రారెడ్డి, రామకృష్ణ, కోటిరెడ్డి, ఎల్.గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని నంది పల్లె గ్రామ సమీపంలోని నేటి నుండి గొల్లపల్లిలో క్రికెట్లను ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పరిశీలిస్తున్న తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి,యువకులకు క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాట్లను పరిశీలించారు నిర్ణయించడం జరుగుతుందని మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులుపుట్టా సుధాకర్ యాదవ్ వారి సహకారంతో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ను నేటి ఎనిమిదో తేదీ నుండి ప్రారంభం జరుగుతాయని సంక్రాంతి పండుగ పర్వదినాన సందర్భంగా యువకులకు క్రికెట్ టోర్నమెంట్ ను నిర్ణయించడం జరుగుతుందన్నారు ఎవరైనా క్రికెట్లో పాల్గొన్న వారు ఎంట్రీ ఫీజు 1500 చెల్లించి ఈనెల 7వ తేదీన నమోదు చేసుకోవాలని కోఆర్డినేటర్ వినయ్ నాయుడు శివారెడ్డి, సంప్రదించే మొబైల్ నెంబర్లు 7702111002, 9010220449, క్రికెట్ జట్టు పేర్లు నమోదు చేయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాట్లను పరిశీలించి యువకులకు అన్ని ఏర్పాట్లను చేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు శివ తదితరులు పాల్గొన్నారు. అనంతరం గొల్లపల్లిలో గత మూడు రోజుల క్రితం జరిగిన ఘర్షణలో గాయపడిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర- సుండుపల్లి : మండల కేంద్రంలో ఆశా కార్యకర్తల మెడికల్ అధికారికి మాదరాజు గంగాధర్ ఆశ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షులు ఏఐటీయూసీ కార్మిక సంఘం తరఫున వినతి పత్రం అందజేశారు. కనీస వేతనం 26వేలకు పెంపు,ప్రభుత్వ శెలవులు, సంక్షేమ పథకాలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి. ఆశా వర్కర్ గౌరవవేతనం 26 వేలకు పెంచాలని కోరుచున్నాము. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రభుత్వం చెల్లిస్తున్న 10 వేలు వేతనంలో నెలకు రూ. 3 వేలు డ్యూటీ సమయంలో ఖర్చు చేయాల్సి వస్తుంది. టిఏ, డిఎలు చెల్లించటం లేదు.24 గంటలు డ్యూటీ చేయాల్సి వస్తుంది టైమింగ్స్, సెలవులు లేవు. వర్క్ టెన్షన్లో అనారోగ్యంపాలై చనిపోతున్న వారి సంఖ్య పెరుగుతోంది. చనిపోయిన వారికి ఎటువంటి ఎక్స్ గ్రేషియో చెల్లించడం లేదు, ఆశాలకు సంబంధం లేని టెక్నికల్ వర్క్స్, ఎన్ సిడిసి సర్వేలు లాంటి పనులు చేయిస్తున్నారు. ఆశాలకు సంబంధం లేని పనులు చేయిం చడంతో పనిభారం పెరిగింది. ఆన్లైన్ పనివలన సొంత డబ్బు లు ఖర్చు చేయాల్సి వస్తుంది. ఆశా వర్కర్స్ గర్భవతులుగా ఉ న్నప్పటికీ ప్రసవ సమయం వరకు డ్యూటీ చెయ్యాల్సి వస్తున్నది. ఆశాలకు మెటర్నటీ లీవ్ వర్తింపచెయ్యటం లేదు. అనారోగ్యం పాలైనా సెలవులు ఇవ్వడం లేదు. ప్రభుత్వం నాసిరకమయిన సెల్‌ఫోన్స్ సప్లై చేయటంతో అవి ఏమాత్రం పనిచేయడం లేదు దీర్ఘకాలంగా సేవలందించిన ఆశాలకు ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో రిటైర్ చేస్తున్నారు. అర్హత కలిగిన ఆశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయటం లేదు. ఈ సమస్యలపై అనేక సార్లు వినతిపత్రాలు ఇచ్చి ఉన్నాము. కానీ ఫలితం లేదు. కావున. ఆశా వర్కర్లు ఎదుర్కొనే ఈ క్రింది సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించవలసినదిగా కోరారు.

ఎస్సార్ఐటీలో ప్రాంగణ ఎంపికలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బెంగుళూరుకు చెందిన ప్రముఖ కంపెనీ పెంటగాన్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు బిటెక్ అన్ని బ్రాంచల వారికి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఉద్యోగాల కొరకు నిర్వహించిన ప్రాంగన ఎంపికలలో సిఎస్ఈ నందు కె.కార్తిక్, నమ్రత, డైసీబి.మాధవి, ఈసీఈ నందు ఏ.జయకృష్ణ, ఎల్.నవిత, పి.భార్గవి, ప్రియాంక్, ఈఈఈ నందు జి.సుప్రియ, జి.రాజశేఖర్ మొత్తం 9మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ పాండురంగన్ తెలిపారు. ఎంపికైన వారికి ఏడాదికి రూ.3 నుండి 4లక్షల వేతనం ఇవ్వబడుతుందని టీపీఓ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యో గాలకు ఎంపికైన విధ్యార్ధి, విధ్యార్థులను చైర్మెన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.ఏ.వెంకటేశ్వర రెడ్డి, హెచ్ఓడిలు, అధ్యాపకులు అభినందించారు.

స్మార్ట్ మీటర్ల విధానాన్ని వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పేదల రక్తాన్ని పీల్చే కొత్త స్మార్ట్ మీటర్ల విధానాన్ని వెనక్కి తీసుకోవాలని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో ఏపీసీడిసిఎల్ ఎగ్జిక్యూటి వ్ ఇంజనీర్ రమణారెడ్డిని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, ఎంపీజే రాయల సీమ ఇంచార్జ్ ఎండీ అయూబ్ ఖాన్ వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భం గా ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం మాట్లాడుతూ రాష్ట్రంలో గుట్టుచప్పుడు కాకుండా కూటమి ప్రభుత్వం ప్రైవేటు సంస్థలతో పాత మీటర్లు తీసేసి కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని ప్రభుత్వం ద్వారా ఎలాంటి జీవో విడుదల చేయకుండానే ప్రజలకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ప్రీపెయిడ్ విధానం ద్వారా కరెంట్ ముందస్తుగా రీచార్జ్ చేసుకుంటేనే కరెంట్ వచ్చే విధంగా పగలు ఒక రేటు, రాత్రి ఒక రేటు సామాన్యుల నడ్డి విడిచే విధానాన్ని తీసుకురావడం దారుణం అన్నారు. స్మార్ట్ మీటర్లతో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు కావున సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకొని పాత మీటర్ల విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఉమ్రి, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ బాష, కార్యదర్శి మహమ్మద్ రఫీ, సభ్యులు ముక్తియార్, కింగ్ బాష, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ డిగ్రీ కాలేజ్ మంజూరుకు ఎమ్మెల్యేకు వినతి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: మండలంలోని కామనూరు గ్రామంలో రాధానగర్‌లో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని ఆయన స్వగృహం లో మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ ఆధ్వర్యంలో మంగళ వారం ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్‌ఖాన్‌లు కలిసి ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డిని కలిసి పట్టణంలో ఉర్దూ డిగ్రీ కాలేజ్ మంజూరు కోసం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి సలీం మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజక వర్గంతో పాటు జమ్మలమడుగు, కమలాపురం, మైదుకూరు ప్రాంతాల నుండి ఇంటర్మీడియట్ ఉర్దూ అయిపోయిన తర్వాత ఉర్దూ డిగ్రీ ఉన్నత చదువులకు ఉర్దూ కాలేజీ లేనందు వలన చాలా మంది దూరప్రాంతాలకు వెల్లలేక మధ్యలోనే మానేస్తున్నారని వెంటనే ఉర్దూ కాలేజీ ఏర్పాటుకు కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాయలసీమ ఇంచార్జ్ అయూబ్‌ఖాన్, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాష, కార్యదర్శి రఫీ, సభ్యులు ముక్తియార్, బేపారి షఫీ పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజ మహోత్సవాలు

విశాలాంధ్ర – బ్రహ్మంగారి మఠం : శ్రీ జగన్మాత ఈశ్వరి దేవి మఠం ఆలయమునందు మంగళవారం పుష్య శుద్ధ అష్టమి ఉదయం తెల్లవారుజామునుండే సుప్రభాత సేవలు అభిషేకాలు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. శ్రీశ్రీ గోవింద స్వాముల ఆరాధన గురు పూజ మహోత్సవాలు సందర్భంగా వైభవంగా ఆలయ మఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ వీర శివకుమార్ స్వామి వారి ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవలు పంచామృతా అభిషేక ము బిల్వదళాలతో మధ్యాహ్నం ద్వారక పూజ, నైవేద్యము నీరాజనం తీర్థప్రసాద్వినియోగం రాత్రికి గ్రామోత్సవము ఉభయ దాతలు చెరువు పల్లె వీరయ్య స్వామి ఆయన ధర్మపత్ని లక్ష్మీదేవి, వారి కుమారుడు బ్రహ్మయ్య స్వామి కుమార్తె ఈశ్వరి , చేపట్టారు.

నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: కీర్తిశేషులు జింకా వెంకటసుబ్బయ్య 32వ వర్ధంతి సందర్భంగా అర్ధరాత్రి రోడ్డుపై నిద్రిస్తున్న నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు ప్రముఖ కవి జింకా సుబ్రమణ్యం తెలిపారు. సోమవారం రాత్రి 11గంటల తరు వాత రామేశ్వరం దేవళాలు, శివాలయం బస్టాండు, మైదుకూరు రోడ్డు నందు నిద్రిస్తున్న అనాధలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్టు హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ఉద్యమ నేత జింకా వెంకటసుబ్బయ్య చేనేత పరిశ్రమ కోసం అవిరళ కృషి చేశారని, గంజి కేంద్రాలు నిర్వహించారని, రాజమండ్రి డైరెక్టర్‌గా వైస్ చైర్మన్‌గా పనిచేయడమే కాక ప్రగడ కోటయ్యతో కలిసి అనేక ఉద్యమాల్లో పాల్గొని జనతా వస్త్రాలు రావడానికి కృషి చేశారన్నారు. కుమారుడు జింకా సుబ్రమణ్యం ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. మంగళవారం విశ్వ ప్రేమ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్ర మంలో స్నేహ సేవాసమితి అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలు రుజువైతే చర్యలు తప్పవు

విశాలాంధ్ర – ఖాజీపేట : మండల పరిధిలోని రావులపల్లె పంచాయతీ పరిధిలో జరిగిన అవినీతి ఆరోపణలు రుజువైతే చర్యలు తప్పవని డివిల్‌పీఓ విజయ్ కుమార్ పేర్కొన్నారు. డివిల్‌పీఓ తెలిపిన వివరాల ప్రకారం రావులపల్లె పంచాయతీ పరిధిలో సర్పంచ్ ఆధ్వర్యంలో అవినీతి జరిగినట్లు గ్రామస్తులు ఫిర్యాదు చేయగా మంగళవారం స్థానిక నాయకులు గ్రామస్తుల సమక్షంలో రికార్డులు స్వాధీనం చేసుకున్నామని నిష్పక్షపాతంగా విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకుడు గంగ వరం ఆదినారాయణ రెడ్డి, రావులపాల్లె ఉపసర్పంచ్ లక్ష్మిరెడ్డి, వార్డుమెంబర్లు, పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో పత్రికలే పట్టు కొమ్మలు

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణలో రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర– రాయచోటి రూరల్ : ప్రజాస్వామ్యంలో పత్రికలే పట్టుకొమ్మలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్ కుమార్ రెడ్డి అన్నారు. తన స్వగృహంలో మంగళవారం విశాలాంధ్ర దినపత్రిక క్యాలెండర్‌ను రమేష్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికలకు ఎంతో ప్రాధాన్యత ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో జరిగే అవినీతి అక్రమాలు అధికారులు చేసే అవినీతి ఆక్రమాలు ఆధారాలు ఉంటే రాజకీయాలకతీ తంగా నిక్కచ్చిగా నిర్భయంగా వాస్తవాలు వెలుగులోకి తెస్తున్న విశాలాంధ్ర దినపత్రిక ప్రజల పక్షాన ఉందని రమేష్ కుమార్ రెడ్డి కొనియాడారు. విలేకరులు కూడా వాస్తవాలను ఆధారాలతో సేకరించి నిర్భయంగా ప్రజలకు అందించాలని సూచించారు. విశాలాంధ్ర దినపత్రిక ఎన్నో సంవత్సరాలుగా ప్రజల కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కొరకు ఎన్నో అమూల్యమైన వార్తలు అందించి పాఠకుల మనసును దోచుకున్నదని రమేష్ కుమార్ రెడ్డి చెప్పారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాయచోటి ఆర్సి ఇంచార్జ్ ఏ. వెంకట్రామిరెడ్డి, ,అభిమానులు పాల్గొన్నారు.

అమృతనగర్‌లో కొత్తరోడ్లు, కాలువలు నిర్మించాలి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: అమృతనగర్‌లో కొత్త రోడ్లు, కాలువలు నిర్మించి ఆదుకోవాలని ఆల్ ఆఫ్ యూ దివ్యాంగుల అండ్ వయోవృద్ధుల సేవా ట్రస్ట్ కన్వీనర్ అఫ్జల్, ఖాజా మొహిద్దీన్, కాశన్నలు తహ సీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా అఫ్జల్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు మండలంలో దివ్యాంగులకు ఇంటి స్థలాలు మదూర్ రోడ్డులోని 9, 10, 11వ వీధిలో ఇంటి స్థలాలు మంజూరు చేసి ఇవ్వడం జరిగిందని, అమృతనగర్‌లో రోడ్లు చాలా ఛండాలంగా ఉన్నాయని, కాలువలు డివైడ్ చేసి, రోడ్డు హైట్ చేసి, కొత్త రోడ్లు వేస్తే కానీ అమృతనగర్ పరిస్థితి బాగుపడదన్నారు. అమృతనగర్–మదూరు రోడ్డులోని దివ్యాంగులకు కేటాయించిన 9వ, 10వ, 11వ వీధిలో తొమ్మిదో సందు రోడ్డు గుంతలు, కంపచెట్లు పెరిగి, చూసుకోవడానికి వీలులేని విధంగా దివ్యాంగులు తమ స్థలాలు చూసుకోవడానికి కూడ వీలు లేకుండా ఉందని, దివ్యాంగులు తమ స్థలాలలో పెరిగిన కంపచెల్లు తొలగించడానికి జెసిబిని పిలిపించుకొని వస్తే కొందరు కబ్జాదారులు ఈ స్థలాలు మావి అని వస్తున్నారని, నాయకులు అండతో బెదిరిస్తున్నారని అన్నారు. ఈ వీధిలలో దివ్యాంగులు రావాలంటే చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కావున మీరు దివ్యాంగుల పట్ల దయ ఉంచి 10వ వీధిలో దివ్యాంగులకు ప్లాట్లో ఉండే వీధికి రోడ్డు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.

ఘనంగా అన్నమాచార్య యూనివర్సిటీ సిల్వర్ జుబ్లీ వేడుకలు

విశాలాంధ్ర –రాజంపేట: అన్నమాచార్య యూనివర్సిటీ రాజంపేటలో సిల్వర్ జుబ్లీ వేడుకలను అత్యంత వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యా సాంకేతిక రంగాలలో చేసిన అద్భుతమైన ప్రయాణాన్ని మరియు దాని విలువైన కృషి గురించి గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం ఎన్నో విలువైన వర్క్ షాప్ లను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో భాగంగా పరిశ్రమల పరిజ్ఞానం, నైపుణ్యాలు మరియు సృజనాత్మకత వంటి అంశాలలో విద్యార్థులకు నిపుణులు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో మొదట ఆర్.వి కన్ స్ట్రక్షన్స్ వ్యవస్థాపకులు రెడ్డప్ప నాయుడు సివిల్ ఇండస్ట్రీస్ లో మార్పులు గురించి, విలువైన సమాచారాన్ని అందించారు. తదుపరి ఒక్లన్ యూనివర్సిటీ డీన్ మరియు ప్రొఫెసర్ డాక్టర్ కిరణ్ రావుల కోలు రాబోయే ఐదు సంవత్సరాలలో ఆటోమేషన్ అవకాశాలు గురించి అద్భుతమైన అభిప్రాయాలను తెలియజేశారు. జెఎన్టీయు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ డాక్టర్ రమణా రెడ్డి ఉప గ్రహ కమ్యూనికేషన్ వ్యవస్థల అభివృద్ధి మరియు అనువర్తనాలు అనే అంశంపై శ్రద్ధగా వివరించారు. టెక్ మహీంద్ర వైస్ ప్రెసిడెంట్ మల్లాడి నాగార్జున ఐటీ పరిశ్రమల అంచనాలు అనే అంశంపై ప్రాముఖ్యతను తెలియజేశారు. తదుపరి సెషన్ లో ఎస్ఆర్ యూనివర్సిటీ వరంగల్ అసోసియేట్ డీన్ డాక్టర్ రమేష్ బాబు సోలార్జ్ అనే అంశంపై విలువైన విషయాలను పంచుకున్నారు. సార్వజనికంగా మాట్లాడే నైపుణ్యాలు అనే అంశంపై వివిన్ భరద్వాజ్, గ్రూప్ డిస్కషన్ అంతర్ వ్యక్తిగత నైపుణ్యాలు అనే అంశంపై పి జగదీష్ వివరించారు. క్రియేటివ్ అంశాలను ప్రోత్సహిస్తూ జనార్ధన్ మహర్షి ఫిలిమ్ మేకింగ్ అనే అంశంపై వివరించగా యూటూబ్ ఇన్ఫ్లు యన్సర్ గా ఎలా ఎదగాలో నిహారిగా తెలియజేశారు. చివరగా సుదీర్ సాంద్ర నాయకత్వ లక్షణాలు అంశంపై ప్రసంగించారు. ఈ వేడుక మొదటిరోజులో భాగంగా మంగళ వారం సాయంత్రం ముఖ్య అతిథులైన రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ వేడుకకు రాజంపేట డీఎస్పీ కె సుధాకర్, అన్నమాచార్య ఎడ్యుకేషన్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ సి రామచంద్రారెడ్డి, అన్నమాచార్య యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి, అన్నమాచార్య యూనివర్సిటీ ప్రోఛాన్సలర్ చొప్పా అభిషేక్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్ మల్లికార్జున రావు, డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ బి జయరామిరెడ్డి, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎఫైర్స్ డాక్టర్ ఎం సుబ్బారావు, డీన్స్, హెచ్ఓడీలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిత్రలేఖన పోటీలు

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: దేశం అభివృద్ధి చెందాలన్నా, నిర్వీర్యం కావాలన్నా యువత పాత్ర ఎక్కువగా ఉంటుందని వివేకానంద ఫౌండేషన్ సంస్థ గౌరవ సలహాదారులు రాజోలి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళ వారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానందుడి 162వ జయంతిని పురస్కరించుకొని వివేకానందుడికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలను పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపల్ భూమిరెడ్డి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ రానురాను యువతలో దేశభక్తి మరియు ప్రకృతి పట్ల బాధ్యత కనుమరుగవుతున్నాయన్నారు. చెడు అలవాట్లకు బానిసై ఎంతోమంది యువత విచక్షణ కోల్పోతున్నారన్నారు. ఈ పోటీలలో రెండు విభాగాల్లోనూ కలిపి 300మంది పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

మహిళలలో శక్తి సామర్థ్యాలు వెలికితీయాలి

విశాలాంధ్ర–ప్రొద్దుటూరు: క్రీడాకారులలోని శక్తి సామర్థ్యాలను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎమ్మార్వో గంగయ్య పేర్కొన్నారు. మంగళ వారం భారత ప్రభుత్వ నెహ్రూ యువకేంద్ర, వికసిత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మహిళా కబడ్డీ పోటీలు నిర్వహించారు. నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ పోటీలు మహిళల లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదం చేస్తాయని అన్నారు. విద్యార్థులు చదువులలోనే కాకుండా ఆటల పోటీలలో భాగస్వామ్యం అవ్వాలని కోరారు. అనంతరం గెలుపొందిన వారికి చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగదు బహుమతులు, ట్రోఫీలు ప్రధానం చేశారు.

..దారుణహత్య

(మొదటి పేజీ తరువాయి) మద్యానికి బానిస అయ్యాడు. సోమవారం వారం రాత్రి భార్య శ్రీలక్ష్మిని, కుమార్తె గంగోత్రిని మచ్చు గతితో అతి కిరాతకంగా హత్య చేశాడు. హత్య చేసిన అనంతరం గంగాధర్ రెడ్డి ఇంటి వద్దనే ఉన్నాడు. కాగా గంగాధర్ రెడ్డికి మతి స్థిమితం సరిగా లేదని పలువురు వ్యాఖ్య నిస్తున్నారు. ఈ హత్య సమాచారం అందుకున్న తొండూరు పోలీస్ స్టేషన్ పోలీసులు గ్రామానికి వెళ్లి హత్యా సంఘటనను పరిశీలించారు. హత్యకు గల కారణాలపై విచారిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

విశాలాంధ్ర -రాజంపేట: నేటి పోటీ ప్రపంచములో విద్యార్థులు తమ ప్రతిభపాఠావాలతో పాటు భాషా పరిజ్ఞానము నాయకత్వ లక్షణాలు పెంపొం దించుకోవాలని రాజంపేట స్పెషల్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్ అన్నారు. పట్టణంలోని శ్రీ వైష్ణవి డీగ్రీ కళాశాలలో మంగళవారం సాయంత్రం కళాశాల విద్యార్థులకు జాతీయ సమైక్యత వ్యక్తిత్వ వికాసము నైపుణ్యం తదితర విషయాల గురించి జరిగిన సమావేశములో డాక్టర్ శంకర్ మాట్లాడుతూ భిన్నత్వములో ఏకత్వం కల దేశం మన భారత దేశమన్నారు. విద్యార్థి దశ నుంచి విద్యార్థులు దేశభక్తి అలవారచుకోవాలన్నారు. విద్యార్థులలో నిద్రాణమైన సృజనాత్మక శక్తిని వెలికితీయడంలో గురువుల పాత్ర కీలకమైందని అది గుర్తించి విద్యార్థులను సరైన రంగం వైపు మార్గదర్శనం చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రమణారెడ్డి ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య నాయుడు భారత పురావస్తూ శాఖ విశ్రాంత ఉద్యోగి రామాంజనేయులు కోర్టు సిబ్బంది రమేష్, వెంకటేష్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. చివర డాక్టర్ శంకర్ ను కళాశాల ప్రిన్సిపాల్ ఘనంగా సన్మానించారు.

అగ్రహారం రెవెన్యూ సదస్సులో అర్జీలు స్వీకరించిన తహసిల్దార్ భీమేశ్వరరావు

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మండలంలోని అగ్రహారం, యర్రగుంట్ల పల్లి గ్రామ రెవెన్యూ సదస్సు అగ్రహారం పంచాయతీలో యల్లెలవారి పల్లిలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి పీలేరు తహశీల్దారు భీమేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది. యర్రగుంటపల్లి అగ్రహారం కూటమి నాయకులు అగ్రహారం చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులు నాగప్ప గారి వెంకట రమణారెడ్డి, టిడిపి పీలేరు మండల మాజీ అధ్యక్షులు నాగప్ప గారి అమర్నాథ్ రెడ్డి, ఎర్రగుంట్ల పల్లి నాయకులు, పీలేరు మండలం ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, దిన చంద్రారెడ్డి, ప్రభాకర రాజు, రెడ్డి శేఖర, అగ్రహారం గ్రామ సర్పంచ్ ప్రభాకర్ రాజుతో పాటు సర్వేయర్, కిరణ్మయి, అగ్రహారం వీఆర్వో ఇమ్రాన్ లతోపాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 6 నుండి సాయంత్రం ఐదు వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజలు తమ తమ భూ సమస్యలు, ఇతర సమస్యలు అర్జీల రూపంలో తహశీల్దారు కు అందజేశారు. పిజిఆర్ఎస్ వెబ్సైట్లో నమోదు చేసి అర్జిదారులకు రసీదులు ఇచ్చారు. తహశీల్దార్ మాట్లాడుతూ మీ గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కరించుటకు ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని త్వరలో మీ సమస్యలు పరిష్కారం అవుతావని రైతులకు తహశీల్దార్ అన్నారు.

ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

విశాలాంధ్ర-మదనపల్లె: ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చొరవ చూపాలని అధికారులను ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశించారు. సమస్యల పరిష్కారానికి ప్రజలు మంగళవారం పెద్దఎత్తున ఎమ్మెల్యే నివాసం వద్దకు చేరుకుని అర్జీలను అందజేశారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి ఎమ్మెల్యే వాటిని నిశితంగా పరిశీలించి సంబంధిత అధికారులకు చరవాణిలో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు చిన్నచిన్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే కూటమి నాయకుల సహకారంతో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే ప్రజల ఆదారాభిమానాన్ని చూరగొంటామ న్నారు. గత ప్రభుత్వం చేతగాని విధానాల వల్ల రెవెన్యూ సమస్యలు తారా స్థాయికి చేరుకున్నాయన్నారు. వాటిని చక్కదిద్దే చర్యలు తీసుకుంటున్నామని, నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నా మని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధ్యమే

పుస్తకాల పంపిణీలో కనుగొండ మద్దిరెడ్డి

విశాలాంధ్ర- మదనపల్లె : ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని మల్లయ్యకొండ మాజీ చైర్మన్, రెడ్డి సంక్షేమ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కనుగొండ మద్దిరెడ్డి అన్నారు. మద్దిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం బెంగుళూరు రోడ్డులోని స్మైల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల చిన్నారులకు సర్పంచ్ పసుపులేటి చలపతి పుస్తకాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మద్దిరెడ్డి విద్యార్థులకు పుస్తకాలు పంచి పెట్టారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా మద్దిరెడ్డికి సర్పంచ్ చలపతి తో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మద్దిరెడ్డి మాట్లాడుతూ పిల్లలు చిన్న వయసునుంచే క్రమశిక్షణతో ఇష్టంగా చదవడం అలవర్చుకోవాలన్నా రు. పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్న సర్పంచ్ ను అభినందించారు. ఆపదలో ఉన్న వారిని

ఆదుకోవడం, ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే నాయకుడు మద్దిరెడ్డి అని చలపతి కితాబిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ఎస్.ఏ మస్తాన్, బోర్ వెల్స్ సుధా, బోయపాటి మురళి నాయుడు, బీవైఎస్ పునీత్, సాయిశేఖర్ రెడ్డి, కువైట్ మాధవరెడ్డి, మోహన్ రెడ్డి, భద్రారెడ్డి, బుల్లెట్ షఫీ, మహమ్మద్ రఫీ, రైల్వే రమణ, ఎమ్మార్పిఎస్ జిల్లా కార్యదర్శి ఆరేటి వాసు, వార్డు మెంబర్ నాగరాజు, విశ్వనాథరాజు,శివారెడ్డి, వెంకటశివ, స్మైల్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్యవర్గం ఎంపిక

విశాలాంధ్ర- చెన్నూరు : మండల స్థాయి గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం ఎంపీడీవో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యవర్గ సమావేశం ఎన్నికల్లో గ్రేడ్ వన్ నుంచి గ్రేట్ సిక్స్ వరకు పంచాయతీ కార్యదర్శులు పాల్గొని కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. ఎన్నుకోబడిన కార్యవర్గ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ గా షేక్ అన్వర్ భాష, వైస్ ప్రెసిడెంట్‌గా గోపవరం శ్రీనివాసులు, జనరల్ సెక్రెటరీగా ప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ గా షేక్ గౌస్ బాషా, మహిళా కార్యదర్శిగా ఎల్. సుప్రియ రెడ్డిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, సెక్రటరీలు శివ, ఈశ్వరరావు, డిజిటల్ అసిస్టెంట్ సమతా, గీతా, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మిట్స్‌లో ఆన్ వాల్యూ అను అంశంపై ఎగ్జిబిషన్

విశాలాంధ్ర-మదనపల్లె: మిట్స్‌లో ఎం.బిఏ విద్యార్థులు ఎక్సిబిషన్ ఆన్ వాల్యూ అను అంశంపై ఎక్సిబిషన్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ అంశాలపై వివిధ విద్యార్థులు మరియు అధ్యాపకుల్లో నైతిక సూత్రాలు, జీవన నైపుణ్యాలు మరియు సామాజిక బాధ్యతను పెంపొందించే లక్ష్యంతో విలువపై ఎగ్జిబిషన్ ని ఆలోచింపజేసేలా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో వివిధ రకాల సృజనాత్మక ప్రదర్శనలు, పోస్టర్లు మరియు వ్యక్తిగత మరియు వృత్తి జీవితంలో విలువల ప్రాముఖ్యతను నొక్కిచెప్పే ప్రాజెక్టలను విద్యార్థులు ఇందులో ప్రదర్శించారని ఆయన అన్నారు. విద్యార్థులలో సామాజిక నైపుణ్యంలో గల విలువలను పెంపొందించడానికి, వారిని బాధ్యతాయుతమైన వ్యక్తులుగా మరియు ప్రభావవంతమైన నిపుణులుగా తీర్చిదిద్దడానికి ఈ ఎగ్జిబిషన్ ఆన్ వాల్యూ ఒక మంచి అవకాశం అని, సమగ్ర అభివృద్ధిని పెంపొందించడంలో ఇటువంటి సంఘటనలు చాలా ముఖ్యమైనవి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ఇంటర్నేషనల్ శ్రీమంత బసు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, డాక్టర్ కమల్ బాషా, విభాగాధిపతి డాక్టర్ గీత దేవి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం అమలుపై ఆన్‌లైన్ ద్వారా శిక్షణ

విశాలాంధ్ర -వల్లూరు : ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు చూపించవలసిన పనిపై రూలర్ డెవలప్మెంట్ కమిషనర్ ఆన్లైన్ ద్వారా ఉపాధి సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధికారులు ఆన్లైన్లో శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరు నెలలు ఉపాధి హామీ పథకం ద్వారా చేయవలసిన పనులు గుర్తింపు కార్యక్రమాలను వివరించారు. ప్రతికూలికి గిట్టుబాటు అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వల్లూరు ఎంపీడీవో రఘురాం, కమలాపురం ఎంపీడీవో జ్యోతి ఉపాధి ఏపీవో సుధారాణి, పార్థసారథి, మండల ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పరిశీలించిన ఎంపీడీఓ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని చిన్నదండ్లూరు-ఇల్లూరు గ్రామాల మధ్య రూ.1.70 కోట్లతో చేపట్టిన మట్టి రోడ్డు పనులను మంగళవారం ఎంపీడీవో వెంకటరమణయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి పథకం నిధులతో 3.50కి.మీ మేర ఈ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. నిబంధనల మేరకు పనులు పూర్తి చేయడం ద్వారా రెండు గ్రామాల మధ్య మెరుగైన రవాణా సౌకర్యం ఏర్పడుతుందన్నారు.

అనాధలకు అన్నదానం..రమ్యశ్రీకి ఆశీస్సులు

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక కమీషనర్‌గా విధులు నిర్వహిస్తున్న శేషఫణి, శశికళ దంపతులు తమ కుమార్తె రమ్యశ్రీ పుట్టినరోజును పురస్కరించుకొని మంగళవారం ఈ ప్రాంతంలోని అనాధ సేవాశ్రమాల్లో అభాగ్యులకు అన్నదానం చేశారు. స్థానిక నిరాశ్రయుల ఆశ్రమంతో పాటు తిప్పలూరులోని ఎద్దుల పెద్ద శేషమ్మ అనాధ ఆశ్రమంలోని అభాగ్యులకు వీరు అన్నదానం,పలు రకాల వస్తువులను కూడా అందజేశారు. ఈ సందర్భంగా అనాధలు రమ్యశ్రీని దీవించి ఆయురారోగ్యాలతో కలకాలం నిండుగా జీవించాలని ఆకాంక్షించారు.

ప్రమాదవశాత్తు కాలవలో పడిన మహిళ

విశాలాంధ్ర - బద్వేలు : పట్టణ పరిధిలోని నెల్లూరు రోడ్డులో గల ముంబై కేప్ ముందు ప్రమాదవశాత్తు మహిళ కాలవలో పడి పోయింది. దీంతో ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ముంబై కేప్ వద్ద పూడికతీత తీసి కాలవపై ఏమి వేయకపోవడంతో మహిళ అందులో పడి గాయాలపాలైనట్లు సమాచారం. ఈ కాలువలో పలుమార్లు వాహనాలు కూడా పడ్డా యని స్థానికులు అంటున్నారు. కాలువలపై బండలు వేయక పోవడంతోనే తరచూ ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి కాలువలపై కప్పు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుచున్నారు.

రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోండి :తాసిల్దార్

విశాలాంధ్ర-రామాపురం : గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులో చేపట్టిందని తాసిల్దార్ రామాంజనేయులు అన్నారు. మండలంలోని సుద్దమల్లలో మంగళ వారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో భూ సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రజలు రెవిన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు భూమి కొలతలు తక్కువవున్న ఆన్లైన్ సమస్యలు ఉన్న రిసర్వే లో భూమి తక్కువ చూపించిన వన్ బి అడంగల్ ఇతర సమస్యలున్న ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరిస్తామన్నారు. అనంతరం గ్రామ ప్రజలు తమ భూ సమస్యల పరిష్కారం కోసంఅర్జీలుఅందజేశారు. ఈ సమావేశంలో ప్రత్యేక అధికారి మని. రెవిన్యూ అధికారులు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎన్‌సీడీ సర్వేని విజయవంతం చేయండి..

విశాలాంధ్ర - వల్లూరు : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్సీడీ సర్వే ఈనెల 20వ తేదీ నుండి జరుగుతుందని ఆశా కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎన్సిడి మండల నోడల్ అధికారి డాక్టర్ రవిబాబు అన్నారు. మంగళవారం స్థానిక పిహెచ్సి ఆసుపత్రిలో ఆశా కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా టిబి, లెప్రసి, ఎన్సిడి నోడల్ ఆఫీసర్ రవిబాబు హాజరై ఆశా కార్యకర్తలకు ఎన్సీడీ సర్వే పైన అవగాహన కల్పించారు. ఈనెల 20వ తేదీ నుండి ఇన్సిడి ప్రోగ్రాం ప్రారంభమై ఫిబ్రవరి 2వ తేదీ వరకు జరుగుతుందన్నారు. ప్రజలకు ఎన్సీడీ సర్వేపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. అలాగే గర్భవతుల నమోదు, ఒక స్కూల్ హెల్త్ ప్రోగ్రాం పైన ప్రచారం చేసి విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో వైద్యులు మనోహర్, లక్ష్మీ ప్రసన్న, సిహెచ్ఓ వేణుగోపాల్, సూపర్వైజర్ మమత, సుధాకర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కల్తీ అనార్యోకరమైన మాంసం అమ్మితే కఠిన చర్యలు :మున్సిపల్ కమిషనర్ వి.వి.నరసింహ రెడ్డి

విశాలాంధ్ర - బద్వేలు : పట్టణంలోని సిద్దవటం రోడ్డులో గల మటన్ షాప్‌లను పరిశీలించిన మునిసిపల్ కమీషనర్ జంతువధశాల (ప్రైవేట్) నందు పరిశు భ్రంగా ఉండాలన్నారు. జంతువధశాల (ప్రైవేట్) నందు అపరిశుభ్రంగా వుంది.వారం లోపు అంతాశుభ్రం చేసుకొని పరిశుభ్రం చేసుకోవాలన్నారు. అనారోగ్యకరమైన జంతుమాంసం ఎట్టి పరిస్థితుల్లో అమ్మరాదు. అట్లు చేసిన ఎడల తగు చర్యలు తీసుకుంటామన్నారు. షాప్‌లలో తప్పక కుండా మాంసం ధరల పట్టిక అమర్చవలెను.షాప్‌లలో అపరిశుభ్రంగా వుంచుకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. చనిపోయిన జీవాలు,కోళ్ళు మాంసం అనారోగ్య కరమైన జీవాల మాంసం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. షాప్‌ల నుండి వచ్చే వ్యర్థాలు ఎట్టి పరిస్థితుల్లో బయట వేయరాదు.వేస్తే కఠిన చర్యలు తప్పదని హెచ్చరించారు. షాప్‌ల నుండి వచ్చే వ్యర్థాలు చెత్త సేకరణ వాహనాలలో మాత్రమే వేయవలెను. శానిటేషన్ సెక్రెటరీలు మటన్,చికెన్ షాప్‌లపై వద్ద ప్రత్యేక దృష్టితో పరిశుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాల న్నారు. షాప్‌ల ముందు అపరిశుభ్రత,ట్రాఫిక్ అంతరాయం,దుర్వాసన రావటం వలన ప్రజలకు అసౌకర్యం కలుగుతుందనీ ప్రజల నుండి పిర్యాదులు వస్తున్నాయి. చికెన్ షాప్‌ల దగ్గర గానీ లోపల గాని పరిశుభ్రంగా వుంచు కుంటూ దుర్వాసన రాకుండా చూడకుంటే తగు చర్యలు తీసుకుంటామని కమీషనర్ హెచ్చరించారు. లోడింగ్ అన్ లోడింగ్ చేయునప్పుడు ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారు. చికెన్ షాప్‌ల వద్ద ట్రాఫిక్‌కి అంతరాయం కలిగేలా నిర్మాణాలు,బోర్డులు వున్నాయని గమనించి తక్షణమే తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను అదేశించారు.

నేడు మెప్మా ఆధ్వర్యంలో సమావేశం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం నగర పంచా యతీ కార్యాలయంలో నేడు బుధవారం ఉదయం 10 గంటలకు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ పగడాల జగ న్నాథ్ తెలిపారు. సమా వేశంలో పట్టణ పరిధిలోని టెక్నీషియన్లు, బ్యూటీ షియన్లు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు. పెయింటర్లు, కార్పెంటర్లు, ప్లంబర్లు, ఏసీ, వాషింగ్‌మెషీన్, రెఫ్రిజిరేటర్లు వంటి వాటికి మరమ్మత్తు పనులు చేసేవారు ఈ సమావేశంలో పాల్గొనాలని ఆయన కోరారు. మెప్మా ఆధ్వర్యంలో వీరి ద్వారా ప్రజలకు హెూం ట్రయాంగిల్ వేదిక ద్వారా సేవలందించడంతో పాటు వారికి ఉపాధి కల్పించేందుకు ఈ సమావేశం దోహదపడుతుందన్నారు. సమావేశంలో పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకోవడం ద్వారా ప్రయోజనం పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి సెల్‌ఫోన్ నెంబర్లు 7995400804, 7901610315, 7901610308 లో సంప్రదిం చాలని ఆయన సూచించారు. హాజరయ్యే వారు తమ రేషన్, ఆధార్‌కార్డులు, బ్యాంకు పాస్‌పుస్తకం, పాన్‌కార్డు జిరాక్స్ పత్రాలను తమ వెంట తీసుకొని రావాలని కమీషనర్ జగన్నాథ్ సూచించారు.

విద్యార్థిని మృతికి వైవీయు నివాళి

విశాలాంధ్ర-కడప వైవీయూ : ఎంబీఏ హెచ్‌ఆర్ఎం కోర్స్ మూడో సెమిస్టర్ చదువుతున్న వెంకట పద్మావతికి యోగి వేమన విశ్వవిద్యాలయం నివాళులు అర్పించింది. సోమవారం రాజుపాలెం మండలం వెంకయ్యపల్లెలో ఆమె అనారోగ్య కారణాలతో కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు విశ్వవిద్యాలయానికి సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయ పరిపాలన భవనం వద్ద వీసీ ఆచార్య కృష్ణారెడ్డి, ప్రిన్సిపల్ ఎస్. రఘునాథ్ రెడ్డి, రిజిస్ట్రార్ పి.పద్మ, ఎంబీఏ ఆచార్యులు టి.శ్రీనివాస్, విభాగాధిపతి డాక్టర్ పి.సరిత, సహ ఆచార్యులు డాక్టర్ ఎన్‌వి సుబ్బారెడ్డి, ఎస్.సుబ్బారెడ్డి, డాక్టర్ బి గంగయ్య, వివిధ శాఖల అధ్యాపకులు విద్యార్థులు, స్కాలర్లు, బోధ నేతర సిబ్బంది పాల్గొని విద్యార్థిని మృతికి సంతాపం ప్రకటించారు. మా శాంతి కోసం మౌనం పాటించారు. అనంతరం విశ్వవిద్యాలయానికి సెలవు ప్రకటించారు.

12న అన్నమయ్య సంకీర్తనల దళితుల జాతరను విజయవంతం చేయండి

గిన్నిస్ రికార్డు గ్రహీతలు కోటపాటి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర -రాజంపేట: ఈనెల 12వ తేదీన శ్రీ అన్నమాచార్య సంకీర్తన స్వర వాహిని చారిటబుల్ ఫౌండేషన్, బ్రాహ్మణపల్లి, రాజం పేట, అన్నమయ్య జిల్లా ఆంధ్ర ప్రదేశ్ భాష, సాంస్కృతిక శాఖ విజయవాడ వారు సంయుక్తముగా గురు శ్రీ వెంకటేశ్వర్లు కోటపాటి గోవిందదాస ఆధ్వర్యంలో అన్న మయ్య జన్మస్థలం మైన తాళ్లపాక లో శ్రీ అన్నమాచార్య ధ్యాన మందిరం తొలి తెలుగు వాగ్గేయ కారులు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారి 32 వేలు సంకీర్తన లతో 32 దళిత జానపద కళా రూపములతో, """అన్నమయ్య సంకీర్తనల దళితుల జనజాతార"" కార్య క్రమం సంక్రాతి శుభ సందర్భంగా ఆదివారం ఉదయం 10:00 నుండి అత్యంత వైభవో పేతంగా నిర్వహిస్తున్నట్లు ఎస్ఏఎస్ఎస్‌వి చారిటబుల్ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రముఖ ఆధ్యాత్మిక గాయకులు తెలుగు,గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీతలు కోటపాటి వెంకటేశ్వర్లు కోటపాటి గోవింద దాస తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు చెక్కభజన, పండరి భజన, కోలాటం, గొబ్బెమ్మలు తదితర జానపద కళారుపాల గురువులు 9160873552 నెంబర్ నందు తమ బృందం పేర్లను నమోదు చేసుకోవాలని, కార్యక్రమం నిర్వహణ గౌరవాధ్యక్షులు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు జువ్వాది మోహన్ కుమార్, సుబ్రహ్మణ్యం ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

దివ్యాంగుల దేవాలయం వెలుగు ప్రత్యేక పాఠశాల

వీల్ చైర్స్ చేతికర్రలు అందజేసిన ఉదయ్ మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-మదనపల్లె :దివ్యాంగుల దేవాలయం వెలుగు ప్రత్యేక పాఠశాల అని సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఆదేశాల మేరకు చిప్పిలి గ్రామానికి చెందిన రమణమ్మ అనే దివ్యాంగురాలుకు వీల్ చైర్ అందించారు. అదేవిధంగా తంబళ్లపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి ఆదేశం మేరకు.. కురబలకోట కు చెందిన కడప బాబా ఫక్రుద్దీన్ అనే దివ్యాంగునికి వీల్ చైర్ అందజేశారు. అలాగే బి.కొత్తకోట లో నివాసం ఉంటున్న డి.ఓబులేసుకు చంక కర్రలను అందజేశారు. సేవ దృక్పథంతో ఈ ఉపకరణాలను అందించినందుకు లబ్దిదారులు ఉదయ్ మోహన్ రెడ్డి, భాగ్యలక్ష్మి లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

మాజీ మంత్రి కేశవరావును కలిసిన తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,మాజీ మంత్రి ,రాజ్య సభ మాజీ సభ్యులు, ప్రస్తుతం తెలంగాణా ప్రభుత్వ ప్రధాన సలహా దారుడు అయిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కె.కేశవరావును సోమవారం హైదరాబాద్‌లో మాజీ రాజ్య సభ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి కలిశారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో కేశవ రావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా వున్నప్పుడు తులసి రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పని చేశారు. ఆంధ్ర ప్రదేశ్,తెలంగాణా రాజకీయాల గురించి,రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ నీ బలోపేతం చేయడానికి అవసరమైన చర్యలు గురించి చర్చించారు. తులసి రెడ్డితో పాటు ఆయన సతీమణి అలివేలమ్మ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణ,విజయ కుమార్, జేమ్స్ కూడా కేశవ రావును కలిసిన వారిలో ఉన్నారు.

యూట్యూబ్ లఘుచిత్రం ప్రారంభోత్సవానికి మంత్రి సవితకు ఆహ్వానం

విశాలాంధ్ర-పులివెందుల: ఈ నెల 15వ తేదీన మంత్రి జన్మదిన సందర్భంగా వ్యవసాయం సంబంధించి యూట్యూబ్ లఘు చిత్రం ప్రారంభోత్సవానికి మంత్రి సవితమ్మను ఆహ్వానించినట్లు పులివెందుల టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి, తెదేపా నాయకులు సా రెడ్డి గంగాధర్ రెడ్డిలు తెలిపారు. మంగళవారం విజయవాడలో క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి సారెడ్డి గంగాధర్ రెడ్డి కుమారుడు ఇటీవల వ్యవసాయంపై యూట్యూబ్ లో ఒక ఆల్బమ్ క్రియేట్ చేయడం దీనికి సంబంధించిన పోస్టర్ను చూపించా మన్నారు. ముఖ్యంగా ఈరోజు క్యాంప్ కార్యాలయానికి వచ్చి మంత్రిని కలవడానికి ముఖ్య కారణం ఈనెల 15వ తేదీనపెనుగొండలో వ్యవసాయంపై చిత్రీకరించిన యూట్యూబ్ లఘు చిత్రాన్ని ప్రారంభించడం జరుగుతుం దన్నారు. అలాగే మంత్రి కూడా ఈ మేరకువ్యవసాయం సంబంధించి ఒక మంచి ఆల్బమ్ చేయడం చాలా బాగుందని రైతులకు వ్యవసాయం సంబంధించి ఈ ఆల్బమ్ లో ఉపయోగపడేలాగా ఉండడం మంచి విషయమని సారెడ్డిగంగాధర్ రెడ్డి అభినందించారు.

కరెంట్ స్తంభానికి ఢీకొన్న కారు

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్-నెల్లూరు జాతీయ రహదారి ద్వారక నగర్ దగ్గర మారుతి సియాజ్ అదుపుతప్పి కరెంట్ స్తంభానికి ఢీ కొనడంతో స్థంభం విరిగి కారుపై పడింది. అందులో ప్రయాణిస్తున్న ఇద్దరు గాయాలతో బయట పడ్డారు. విషయం తెలుసుకున్న విద్యుత్ అధికారులు మరియు రూరల్ సీఐ నాగభూషణం ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. గాయపడినవారి వివరాలు తెలియాల్సివుంది.

గిరిజనుల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలో గిరిజనులు, వారి నివాస ప్రాంతాల అభివృద్ధికి పక్కాగా కార్యాచరణ ప్రణాళిక లు రూపొందించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నందు మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమం మంతన్ శివిర్ లో భాగంగా జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో ధర్తీ ఆభా జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ కింద జిల్లా మంతన్ సివిర్ సమావేశం నిర్వహించాలని భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది అన్నారు. ఈ కార్యక్రమం కింద గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. 25 అంశాలలో గిరిజనులు, వారి ప్రాంతాలను అభివృద్ధి చేయాలని 17 శాఖలకు నిర్దేశం చేయడం జరిగిందన్నారు. ప్రతి శాఖ రాబోయే ఐదు సంవత్సరాలలో షెడ్యూల్ తెగల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళిక కింద ఎస్టీలకు కేటాయించిన నిధుల ద్వారా నిర్దిష్ట కాల పరిమితిలో పథకాల అమలును పూర్తి చేయాలన్నారు. అన్నమయ్య జిల్లాలో 50 శాతానికి పైబడి గిరిజనుల జనాభా ఉన్న పెనగలూరు, కోడూరు, లక్కిరెడ్డిపల్లె, కురబల కోట 4 మండలాలలో 17 గ్రామాలు పథకాల సంతృప్త అమలుకు ఎంపిక చేయబడినట్లు పేర్కొన్నారు. నాలుగు మండలాల పరిధిలో గల 17 గ్రామాలలోని సచివాలయాల్లో ఆయా పంచాయతీల వారీగా ఎస్టీ గృహాలు, వారి జనాభాను గుర్తించి రెండు రోజుల్లోగా పూర్తి వివరాలతో నివేదికను సమర్పించాలని ఎంపీడీవోలను కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీఓలు సదరు వివరాలను సంబంధిత లైన్ శాఖలకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సంక్షేమ అధికారి, ఆర్అండ్బి, పంచాయితీ రాజ్, ఆర్డబ్ల్యుఎస్, వైద్య ఆరోగ్యం, డిఆర్డిఏ, డ్వామా, పంచాయతీ, ఐసిడిఎస్, ఫిషరీస్ తదితర శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

9,10 తేదీలలో వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : భారత ప్రభుత్వం,క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ కేంద్రం కడప శాఖ మరియు సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్, యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండగ పురస్కరించుకొని జమ్మలమడుగు పట్టణంలో నియోజకవర్గ స్థాయిలోని స్కూల్స్ కీ వాలీబాల్ పోటీలు ఈనెల 9,10 తేదీలలో పి.ఆర్ హైస్కూల్ జమ్మలమడుగు నందు జరుగుతున్నయని చారిటబుల్ ట్రస్ట్ ఆర్గనైజర్ సురేంద్ర తెలిపారు.ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ కబడ్డీ పోటీల నందు 15 - 17 సంవత్సరాలలోపు స్కూల్ విద్యార్థులు అర్హులు పోటీల్లో గెలుపొందిన వారికి ట్రోఫీతో పాటు కాష్ ప్రైస్ మొదటి బహుమతి 5000 వేల రూపాయలు రెండవ బహుమతి 3000 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అన్నారు.అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి భారత ప్రభుత్వం వారి సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది అన్నారు.ఈ కార్యక్రమం సురేంద్ర చారిటబుల్ ట్రస్ట్ సీఈవో చింతకుంట సురేంద్ర, యువ బ్లడ్ డోనర్స్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ గురు ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని తెలిపారు.పోటీలో పాల్గొనదలచిన వారు 8886898483, 91009 95538 నెంబర్ల కు ఫోన్ చేసి వారి టీం పేరును నమోదు చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతన చట్టం అమలు చేయాలి

- కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి- ఉద్యోగ భద్రత కలిగించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-కడప రూరల్ : స్కీం వర్కర్లైన ఆశా, అంగన్వాడి,మధ్యాహ్న భోజన కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు మరియు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు గుంటి. వేణు గోపాల్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ను డిమాండ్ చేశారు. స్కీం వర్కర్స్ యూనియన్ జాతీయ సమితుల పిలుపుమేరకు కడప నగరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిరసన తెలియజేసి మెడికల్ ఆఫీసర్లకు వినతి పత్రం ఇవ్వడం జరిగినది. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మోచంపేటలో జరిగిన కార్యక్రమం అనంతరం డాక్టర్ అనిత శ్రీ గారికి వినతిపత్రం ఇచ్చిన సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో గుంటి. వేణుగోపాల్, నగర కార్యదర్శి బి.శాంతమ్మ మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై వాటి అమలకు కృషి చేస్తున్న ఆశా,అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, 10లక్షల గ్రూపు ఇన్సూరెన్స్ ఉచితంగా ఇవ్వాలని, మెటర్నిటీ సెలవులు ,సాధారణ సెలవులు ఇవ్వాలని సంవత్సరాల కొలది ఉద్యమాలు నిర్వహిస్తున్న ప్రభుత్వాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నాయని దుయ్యబట్టారు. ఎన్నికల సందర్భంగా కేంద్రం రాష్ట్రంలోని కూటమి నాయకులు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణం ఆశా అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని వేతనాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని అబద్ధపు వాగ్దానాలు చెప్పి ఓట్లు వేయించుకొని ఇచ్చిన వాగ్దానపు మాటలు మరిచారని అన్నారు. ఏఎన్ఎం జీఎన్ఎం చేసిన ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎం గా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా రికార్డులను ప్రభుత్వమే సరఫరా చేస్తుందని అధికారులు చెప్పడమే గానీ సరఫరా చేసింది లేదని తక్షణం రికార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున స్కీం కార్మికులు ఆందోళన చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు పిచ్చినేని సుబ్బరాయుడు, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు ఏ.ఎల్. నరసమ్మ, బి.శాంతమ్మ, రాణి, ప్రియదర్శిని, జమాల్ బి, సుధామణి, పెద్ద ఎత్తున కడప నగరంలో ఉన్న వివిధ ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అమర వీర జవానుల త్యాగాలను విస్మరించటం తగదు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరంలో అభివృద్ధి సుందరీకరణ భాగంగా గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫ్రీడమ్ ఫైటర్ల విగ్రహాలను తొలగిస్తూ మున్సిపల్ అధికారులు ఆ స్థలంలో వేరే చిహ్నాలను ఏర్పాటు చేయ డం సరికాదని జిల్లా సైనిక అధికారికి జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం నాయకులు వినతి పత్రం అందజేసి నారు. మంగళవారం సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరం ఎర్ముక్క పల్లి కూడలిలో తొలగించిన వారు మెమోరియల్ స్థూపంను వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. మన దేశం భవిత కోసం శత్రు దేశాలతో పోరాడి ప్రాణత్యాగం చేసి అసువులు బాసిన వీర జవహనులకు గౌరవార్థం వారు మెమోరియల్ స్థూపాన్ని ఏర్పాటు చేయాలని వారు కోరారు. అనంతరం సైనిక సంక్షేమ అధికారి ఎండి. రజాక్ ఖాన్ స్పందిస్తూ జిల్లా కలెక్టర్ మున్సిపల్ కార్పొరేషన్ ల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి అమరవీరుల స్థూపా నికి ఏర్పాటుకు ప్రయత్నిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పుల్లయ్య నాయుడు, సభ్యులు కే ఓబులేసు, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఏవోపై దాడి చేసిన వారిపై కేసు నమోదు

విశాలాంధ్ర-వీరబల్లి : మండలంలోని పెద్దివీడు గ్రామ పంచాయతీ రావిమని దిన్నెపల్లికు చెందిన గాలి నరసింహులు కేంద్ర ప్రభుత్వం నుంచి అందే పిఎం కిసాన్ (రైతు భరోసా) డబ్బులు పడలే దని తనను అవమానపరిచి విధులకు ఆటంకం కలిగించి అసభ్యం గా ప్రవ ర్తించాడని ఏవో స్వాతి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై మోహన్ నాయక్ తెలిపారు.

స్టడీ మెటీరియల్స్ పంపిణీ

విశాలాంధ్ర - ఖాజీపేట : మైదుకూరు కు చెందిన 'మిత్ర కమిటీ' వారి సహా య సహకారాలతో ఖాజీపేట మండ లం సుంకేసులలోని కస్తూర్బా గాంధీ ఉన్నత బాలికల పాఠశాల నందు 10వ తరగతి చదువుతున్న 35 మంది విద్యా ర్థినిలకు మైదుకూరుకు చెందిన నేస్తం సేవా సంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరి యల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో నేస్తం సేవా సంస్థ సభ్యు లు, కోగటం కొండారెడ్డి, వన్నెంపల్లె ఉపేంద్ర కుమార్, ముడమాల చెన్న కేశవరెడ్డి, మీకోసం సేవా సంస్థ అధ్య క్షుడు పుల్లగూర విష్ణు వర్ధన్, మాలకొండయ్య పాల్గొన్నారు.